తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక



హైదరాబాద్ ఆదివారం 29 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 6

కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తే దీక్షా దివస్



- తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిన కేసీఆర్ ఆమరణ దీక్ష
- మోత్కూరు దీక్షా దివస్‌ను పార్టీ శ్రేణులు సక్సెస్ చేయాలి
- బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని, కేసీఆర్ దీక్ష యావత్ తెలంగాణను కదిలించిందని బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి అన్నారు. మోత్కూరులో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆంధ్ర పాలకులు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడంతో పాటు తెలంగాణ కల సాకారం కోసం తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009 నవంబర్ 29న తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, ఉద్యోగులను ఏకం చేశారని, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలతో తెలంగాణ ఆకాంక్ష మరింతగా బలపడిందని, కేంద్ర ప్రభుత్వంలో కూడా కదలిక వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు బాటలు వేసిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ఉద్యమ స్ఫూర్తే దీక్షా దివస్ అన్నారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోత్కూరులో ఆదివారం ఉదయం 10 గంటలకు తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తెలంగాణ ఉద్యమ నాయకుడు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. దీక్షా దివస్‌ను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, రైతులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి. చిప్పలపల్లి మహేందర్‌నాథ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మండల అధ్యక్షుడు పొన్నేబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, 10 వార్డ్ కౌన్సిలర్ నల్ల మధు, నాయకులు మర్రి అనిల్‌కుమార్, పానుగుల విష్ణు, కంచర్ల క్రాంతికుమార్ రెడ్డి, ప్రవీణ్, శ్రీశైలం, విద్యాసాగర్, మల్లేష్, పరమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగనున్న తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుశిపాక గణేష్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారని తెలిపారు. దీంతో దిగివచ్చిన ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై సానుకూల ప్రకటన చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమ పటిమతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన కేసీఆర్ చేసిన ఆమరణ దీక్షను ప్రతియేటా దీక్షా దివస్‌గా నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు,



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బుశిపాక గణేష్

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నాయకత్వంలో మోత్కూరులో నిర్వహిస్తున్న తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్‌కు పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజావారధి/మోత్కూరు

బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. జ్యోతిరావుపూలే 136వ వర్ధంతి సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ముందే గుర్తించి బీసీ అభ్యున్నత కొరకు నిరంతరం శ్రమించారన్నారు. మహిళలు కుల వివక్ష, అంటరానితనానికి గురికాకుండా వారిని చైతన్య చేయడం కోసం తన సతీమణి సావిత్రిబాయికి చదువు నేర్పించి 1848లో మహారాష్ట్రలోని పూణేలో ఓ పాఠశాలను నెలకొల్పి అనేక మందికి ఉచిత విద్యను అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బహుజనుల కోసం నిరంతరం పాటుపడిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, నాయకులు మారోజు నర్సింహాచారి, పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

ఆదివారం

జనరల్ న్యూస్

29 - 11 - 2026

10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్

దీక్షా దివస్‌కు భారీగా తరలిరావాలి



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరులో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా దివస్ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని మోత్కూరు మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ కోరారు. దీక్షా దివస్ సభ విజయవంతం కోసం శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని, 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పురస్కరించుకుని దీక్షా దివస్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కేసీఆర్ ఉద్యమ పటిమ, యావత్ తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములు కావడంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందన్నారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిగా గుర్తుగా నిర్వహిస్తున్న దీక్షా దివస్‌లో కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయకులు వర్రె రాములు, చేతరాశి వెంకన్న, జంగ శివ, జటంగి అశోక్, దాదాసాబ్, బడేసాబ్, సయ్యద్ మదార్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే వర్ధంతి

ప్రజావారధి/మోత్కూరు

మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండ సోమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, నాయకులు కూరెళ్ల పరమేష్, అన్నందాస్ విద్యాసాగర్, చింతకింది చంద్రమౌళి, మొరిగాల శ్రీను, చుక్క అశోక్, దండ్ల కళ్యాణ్, దాసరి నవీన్, దాసరి నరేష్, కూరెళ్ల ఇంద్రశేఖర్, కల్వల శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపే
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
29 -11 - 2026



నేడు మోత్కూరులో.. దీక్షా దివస్

నియోజకవర్గస్థాయి సభ నిర్వహణకు బీఆర్ఎస్ ఏర్పాట్లు

హాజరుకానున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని ఆదివారం మోత్కూర్‌లో బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్ సభ నిర్వహిస్తోంది. సభ నిర్వహణ కోసం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో నాయకులు ఏర్పాట్లు చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని 9 మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా సన్నాహాలు చేస్తున్నారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గత కొద్ది రోజులుగా నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన పార్టీ నాయకులు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సభ సక్సెస్ కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులను సన్నద్ధం చేశారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యక్రమం విజయవంతం కోసం ప్రణాళిక రూపొందించారు.

శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా గాదరి వ్యూహం

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక వేడుకగా కాకుండా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే వేదికగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష, ఉద్యమంలో చోటుచేసుకున్న కీలక పరిణామాలు, అమరుల త్యాగాలు, తెలంగాణ సాధనలో బీఆర్ఎస్ పాత్రను గుర్తుచేస్తూ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకురావడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి దీక్షా దివస్ సభ వేదికగా దిశానిర్దేశం చేయనున్నారు. మోత్కూరు చెరువు కట్ట చౌరస్తాలో ఉదయం 10 గంటలకు దీక్షా దివస్ సభ ప్రారంభం కానుంది.

బీసీ బాలికల హాస్టల్ తనిఖీ

- వంట గది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- మోనూ పాటించాలి
- జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు బీసీ బాలికల హాస్టల్‌ను శనివారం రాత్రి జిల్లా స్పెసల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వంట గది, పరిసరాలను పరిశీలించారు. వంట గదిని పరిశీలించి మంచినీటి ట్యాంక్‌ను, గదిని శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో భోజనం పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



హాస్టల్‌లో సీసీ కెమెరాలు పని చేయడం లేదని, గేటు లేదని, ప్రహరీ ఒకచోట కూలిపోయిందని ఆయన దృష్టికి తెచ్చారు. సీసీ కెమెరాలు, గేటు ఏర్పాటుతో పాటు ప్రహరీ మరమ్మతుల కోసం జిల్లా అధికారులకు నివేదిస్తానన్నారు. విద్యార్థినులకు రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ డాక్టర్, ఏఎన్ఎం నేటి వరకు ఎలాంటి వైద్య పరీక్షలు చేయలేదన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వార్డెన్ స్వప్న ఆయన వెంట ఉన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు గెలుపు వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
29 - 11 - 2026



మోత్కూరు దీక్షా దివస్‌కు తరలిరావాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్

ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ ఉద్యమ నాయకుడు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నాయకత్వంలో మోత్కూరులో చేపట్టే తుంగతుర్తి నియోజకవర్గస్థాయి దీక్షా దివస్‌కు గ్రామగ్రామాన తరలిరావాలని బీఆర్ఎస్ మోత్కూరు మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ కోరారు. దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పురస్కరించుకొని ఆదివారం మోత్కూర్‌లో దీక్షా దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో బలంగా తీసుకెళ్లిందని, అన్నివర్గాల ప్రజలు, ఉద్యోగులు పాల్గొన్న ఉద్యమం ఒక్కసారి ఉవ్వెత్తున ఎగిసిపడిందని, దాంతోనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష స్ఫూర్తితోనే దీక్షా దివస్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మోత్కూరులో ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే దీక్షా దివస్‌లో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు లోతుకుంట స్వామి, సర్పంచ్ లోతుకుంట రేణుకఅనిల్ కుమార్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి బత్తిని మహేష్, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్, వార్డు సభ్యుడు బత్తిని మల్లేష్, నాయకులు నల్లబోగుల సతీష్, పొన్నెబోయిన మత్స్యగిరి, పైళ్ల బుచ్చయ్య, పొన్నెబోయిన అంజయ్య, పొన్నెబోయిన నర్సయ్య, నల్లబోగుల ఉప్పలయ్య, ముక్కాముల అంజయ్య, పైళ్ల రమేష్, బత్తిని రామలింగయ్య, లోతకుంట మత్స్యగిరి, బత్తిని మురళి, పైళ్ల మత్స్యగిరి, బత్తిని సోమయ్య, పొన్నెబోయిన మల్లేష్, జినుకల లింగయ్య, బీసు యాదగిరి, గురజాల నాగేష్, లోతుకుంట ఉపేందర్, బట్టు రాజు, కిష్టయ్య, రామనర్సింహ, ఓర్సు వెంకన్న, ఓర్సు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే సేవలు చిరస్మరణీయం

ప్రజావారధి/మోత్కూరు

సమాజంలో నెలకొన్న కుల వివక్ష, అసమానతలు, మూఢనమ్మకాల నిర్మూలన కోసం మహాత్మా జ్యోతిరావుపూలే చేసిన సేవలు చిరస్మరణీయ మని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు అన్నారు. మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోత్కూరులో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా వ్యాప్తి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఆయాజ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అనాజిపురం గ్రామశాఖ అధ్యక్షుడు బర్రె వెంకన్న, మున్సిపల్ వార్డు అధ్యక్షులు కల్లెం నర్సయ్య, వర్రె మహేందర్, అన్నెపు మల్లేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, యూత్ పట్టణ అధ్యక్షుడు ఆలకుంట్ల రాజు, నాయకులు ఎడ్ల శ్రీను, బొడ్డుపల్లి కల్యాణ్, రంగారెడ్డి, గడ్డం లక్ష్మయ్య, పసునూరి సత్తిరెడ్డి, కందుకూరి మురళి, అన్నెపు నర్సింహ, పల్లపు సమ్మయ్య, వనం స్వామి, ఎండి.బాబర్, ఎండి.చాంద్, తొంట యాదగిరి, కోమటి జనార్దన్, డెంకల నరేష్, బత్తిని శేఖర్, చుక్క వెంకన్న, కురిమేటి సైదులు, కన్నెబోయిన వెంకన్న, రాంపాక రాము, శ్రీశైలం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
29 - 11 - 2026

కరువు నివారణకు చర్యలేవీ..?

సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

- కరువు మండలాలు ప్రకటించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- మున్సిపాలిటీల్లోనూ ఉపాధి హామీని అమలు చేయాలి



ప్రజావారధి/మోత్కూరు

కరువు పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించి నివారణ చర్యలు మాత్రం చేపట్టడం లేదని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం కరువు మండలాలు ప్రకటించి చేతులు దులుపుకోకుండా వెంటనే తగిన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులను మున్సిపల్ కేంద్రాలతో పాటుగా విలీన గ్రామాల్లో కూడా చేపట్టాలన్నారు. కరువు నేపథ్యంలో కేంద్రం ఉపాధి కల్పన కోసం రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల నిధులు ఇవ్వాలని, ఏడాదికి 200 రోజులు పని కల్పించి రోజుకూలి రూ.800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచాలని, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలన్నారు. దళిత, గిరిజన ప్రాంతాల్లో మౌళిక సౌకర్యాలు మెరుగుపర్చాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు వందల ఎకరాల భూములను ధారాదత్తం చేస్తున్నాయని, వేల కోట్ల రాయితీలు కల్పిస్తున్నాయని, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో వ్యవసాయ కూలీలు, పేదలు ఆర్థికంగా మరింత దిగజారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులతో కరువు నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, సైదులు పాల్గొన్నారు.